క్లుప్తంగా

హనుమాన్ దేవాలయంలో పల్లకీ సేవ


పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం ఘనంగా పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు పాటలు పాడుతూ భజనలతో స్వామి వారిని ఊరేగించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు శ్రీలక్ష్మీ స్టీల్ అండ్ సిమెంట్ దుకాణ యజమాని శివకుమార్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లతా శ్రీశైలంగౌడ్, నంద కిషోర్, వెంకట్‌రెడ్డి, వసంతరావు, అన్నారం రఘుగౌడ్, రమేశ్, రఘునందన్‌రెడ్డి, నర్సింలు, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల కమిటీ నియామకం


నియామక పత్రాలు అందజేసిన దర్శన్

మొయినాబాద్: ఎన్‌ఎస్‌యూఐ మండల కమిటీని శనివారం నియమించారు. మండల అధ్యక్షుడిగా విఘ్నేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పవన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రజినీకాంత్, కార్యదర్శిగా సాయి, భాస్కర్‌లను నియమిస్తూ వారికి పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గం అధ్యక్షుడు మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి, ఉపసర్పంచ్ రాజేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రియాజుద్దీన్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగరేద్దాం
–బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము


మాట్లాడుతున్న రాము

షాబాద్: చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగరేద్దామని బీజేవైఎం స్వచ్ఛభారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన పార్టీని రాష్ట్ర ప్రజలు బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివ, వినయ్, ఆనంద్, రవి, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి


ఆర్డీఓ సాయిరాంకు వినతి పత్రం అందజేస్తున్న పల్గుట్ట గ్రామస్తులు

చేవెళ్ల: పల్గుట్ట రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 58లో నక్షరోడ్డు, గ్రామకంఠం భూమి 800గజాలు కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామానికి చెందిన దేవులపల్లి శ్రీనివాస్‌రెడ్డి పల్గుట్ట గ్రామస్తులతో కలిసి చేవెళ్ల ఆర్డీఓ సాయిరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, గ్రామస్తుల అనుమతి లేకుండా విలువైన గ్రామకంఠం భూమిని, నక్షరోడ్డును సర్పంచ్ ఎం. జనార్దన్‌రెడ్డి, అతని అనుచరులు కబ్జా చేస్తున్నారని వారు ఆరోపించారు. దేవాలయం పేరుతో అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ భూమి గ్రామ పంచాయతీకి అవసరమని, భవిష్యత్తులో దుకాణ సముదాయం నిర్మిస్తే పంచాయతీకి ఆదాయం చేకూరుతుందని ఆయన హితవు పలికారు. ఎం. శివకుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు విరాళం

చేవెళ్ల: మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు శనివారం రావులపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి రూ.51వేలు, సమతా సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు మాచన్‌పల్లి రామస్వామి రూ.21వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు, మహనీయుల విగ్రహాల నిర్మాణానికి ప్రతీఒక్కరి భాగస్వామ్యం ఉండాలన్నారు.

రోడ్డంతా గుంతలమయం!

- సంవత్సరం దాటినా పూర్తికాని పనులు
- ఎన్నెపల్లి వరకు వేసి చేతులెత్తేశారు
- బాకారం వైపు పూర్తి చేసేదెప్పుడో?
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు


పనులు చేయకుండా అర్ధాంతరంగా వదిలేసిన రోడ్డు

మొయినాబాద్‌రూరల్: అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వంతో బాకారం రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారింది. సంవత్సరన్నర క్రితం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ రోడ్డు పనులను ప్రారంభించారు. కానీ సకాలంలో పనులు పూర్తికాకపోవడంపై పలు గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మండలం ఎన్కెపల్లి–బాకారం రోడ్డు విస్తీర్ణ పనులకు ప్రభుత్వం 2022 న, మార్చిలో రూ.2.20కోట్ల నిధులు మంజూరు చేసింది. మార్చి13న మంత్రి పనులు ప్రారంభించారు. అంతర్‌రాష్ట్ర రహదారి నుంచి ఎన్కెపల్లి మీదుగా బాకారం వరకు రోడ్డు పనులు చేయాల్సి ఉంది. పనులు నిర్లక్ష్యంగా చేస్తుండడంతో, గుంతల రోడ్డుపైనుంచి వాహనాదారులు, ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణించాలంటే జంకుతున్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డు పనులను పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరైనా పనులు చేయడం లేదు..



ఎన్కెపల్లి–బాకారం రోడ్డును 35 సంవత్సరాల క్రితం అప్పట్లో నిర్మించారు. ప్రస్తుతం అది పూర్తిగా దెబ్బతిని రోడ్డు గుంతలమయంగా మారింది. తరుచు ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలి.

– కొత్తపల్లి రాఘవరెడ్డి, సర్పంచ్ బాకారం

సత్వరమే పూర్తి చేయాలి...



మండలంలోని ఎన్కెపల్లి చౌరస్తా నుంచి బాకారం వరకు రోడ్డు విస్తీర్ణ పనులు సంవత్సరంన్నర దాటినా పూర్తి కాలేదు. కాంట్రాక్టర్, అధికారుల సమన్వయ లోపంతో పనులు జరగడం లేదు. వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలి.

– మహేందర్ ముదిరాజ్, బాకారం, గ్రామస్తుడు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ రవీందర్‌యాదవ్


మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్

కొత్తూరు: రాష్ట్రంలో అన్ని గ్రామాలు, గిరిజనతండాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి చెందాయని ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఆయన శనివారం సర్పంచ్ అజయ్‌నాయక్‌తో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఎందుకు అభివృద్ధి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే కరెంట్ కోతలు, రియల్ వ్యాపారంతో పాటు ఇతర వ్యాపారాలు పూర్తిగా తగ్గిపోతాయని ఆయా పార్టీలు ఆరోపణలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యనారాయణ, మిట్టునాయక్, ఇంద్రసేనారెడ్డి, యాదగిరి, కృష్ణ, సిరాజ్, గోపాల్‌నాయక్, శ్రీరాములుయాదవ్, సతీష్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హామీలన్నీ నీటి మూటలే


కాంగ్రెస్‌లో చేరిన వారితో ప్రతాప్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: సీఎం కేసీఆర్ హామీలన్నీ నీటి మూటలేనని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యిందన్నారు. గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారని ప్రశ్నించారు. హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. కేసీఆర్ హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు. హామీలు నెరవేర్చకపోవడంతోనే తాము బీఆర్‌ఎస్‌కి రాజీనామాలు చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగి జనం చైతన్య వంతులవుతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇన్నాళ్లు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ చెప్పే బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. అనంతరం పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ని వీడి నేతలు కాంగ్రెస్‌లోకి రావడంతో తమకు ఎంతో మనోధైర్యం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, యాదయ్య యాదవ్, బాబర్‌ఖాన్, రఘు, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట

కేశంపేట: బీఆర్‌ఎస్ గాలి బుడుగలాంటిదని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపునకు మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బొదునంపల్లి గ్రామంలో వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వేములనర్వ సర్పంచ్ మంజుల మల్లేశ్ యాదవ్, తాండ్ర శ్రావణ్‌రెడ్డి, జగదీషవర్‌గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సురేశ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ

- ఎమ్మెల్యే కాలె యాదయ్య


మొయినాబాద్‌రూరల్: చిన్నమంగళారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్‌రూరల్: అభివృద్ధిలో దేశానికే ఆదర్శం తెలంగాణ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నమంగళారం, ఈరన్నపేట్ ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు ప్రజల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్‌ని ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య కోరారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలన్నారు. సీఎం కేసిఆర్ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడని నిరంతరం ప్రజా సేవ కోసమే పరితపిస్తారన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమి లేదన్నారు. చెరువులకు మిషన్ కాకతీయతో జలకళ తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. చిన్నమంగళారం నుంచి మహరాజ్‌పేట్‌కు వెళ్లే మూసీ వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని సూచించారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, వితంతు, వికలాంగుల పింఛన్‌లు అందించడంలో ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు జీవంతు, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మగౌడ్, చిన్నమంగళారం సర్పంచ్ హరిశంకర్‌గౌడ్, ఎంపీటీసీ మల్లేశ్, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి తిరుపతిరెడ్డి, విష్ణుగౌడ్, సుధాకర్‌యాదవ్, చిలుకూరు రాంచంద్రి, చెట్టుకింది ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా

మొయినాబాద్: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ఎజెండా అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మేడిపల్లి, మోత్కుపల్లి, రెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సర్పంచ్ రత్నం, ఎంపీటీసీలు శ్రీనివాస్, అంజయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు

సమష్టి కృషితోనే విజయం సాధ్యం


మాట్లాడుతున్న మంత్రి రాజేశ్

- బీజేపీ కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేశ్

షాద్‌నగర్: సమిష్టి కృషితోనే ఎన్నికల్లో విజయం సాధ్యమౌతుందని బీజేపీ కర్ణాటక రాష్ట్ర సంఘటన మంత్రి రాజేశ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్‌లో అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాజేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని అన్నారు. బీజేపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్కనర్సింహ్మారెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, భూపాలాచారి, కక్కునూరి వెంకటేష్ గుప్తా, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: పట్టణంలోని పటేల్ రోడ్డుకు చెందిన పలువురు బీజేపీ నేతలు శనివారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీలోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పటేల్ రోడ్డుకు చెందిన గుడాల రమేశ్, తల శివ, భాస్కర్, నరేశ్, శేఖర్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులు మారడం లేదు

- కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య
- జాతీయ మహా సభలను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న బుద్దుల జంగయ్య

కొందుర్గు: ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడం లేదని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య పేర్కొన్నారు. బీహార్‌లోని పాట్నాలో నిర్వహించనున్న భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం చెన్నారెడ్డిగూడలో నిర్వహించిన సీపీఐ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్, చిన్నయ్య, లింగం, చంద్రయ్య, బుచ్చమ్మ, వెంకటమ్మ, బీమమ్మ, రామ్‌చందర్ పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం


బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు

కొందుర్గు: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు రెండింటిని సమానంగా తీసుకోవాలని వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ సూచించారు. ఓటమి గెలుపునకు నాందిగా భావించాలని ఆయన అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన జైభీమ్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. విన్నర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.30వేలు, రన్నర్ జట్టుకు రూ.15వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, నరేందర్, మహేందర్, ప్రసాద్, సంజీవ, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి అయోడిన్ ముఖ్యం


ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ జయలక్ష్మి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: సంపూర్ణ ఆరోగ్యానికి అయోడిన్ ముఖ్యమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి పేర్కొన్నారు. అయోడిన్ డెఫిసియన్సీ డిసార్డర్ ప్రివెన్షన్ డే సందర్భంగా శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి నుంచి చౌరస్తా వరకు ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన ర్యాలీని డాక్టర్ జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారంలో అయోడిన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అయోడిన్ లోపంతో కొందరు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అయోడిన్ అనేది కేవలం ఉప్పు ద్వారానే కాకుండా సముద్రపు చేపలు, రొయ్యలు, గుడ్లు, పాలు, పెరుగు, మాంసం తదితర వాటిని తినడం ద్వారా శరీరానికి కావలసిన అయోడిన్‌ను సమకూర్చుకోవచ్చన్నారు. అయోడిన్ లోపంతో ఎక్కువగా థైరాయిడ్ సమస్య, గాయిటర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, నిఖిత, అమృత జోసెఫ్, తబస్సు, విజయలక్ష్మీ, హరికిషన్, రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు


మొయినాబాద్‌రూరల్: అమ్డాపూర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న అంజన్‌శాస్త్రీ


చేవెళ్ల: పూజలో పాల్గొన్న శాపూర్ నవదుర్గ అర్చకులు, భక్తులు

చేవెళ్ల: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయాల్లో, దుర్గామాత మండపాలలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, స్వామి వారికి పల్లకీ సేవ, ఊరేగింపు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు, మహిళలు, ఆలయం వద్ద బతుకమ్మ, కోలాటం ఆడి అలరించారు. పూజారులు శ్రీకాంత్, శ్రీపాద్, వాసుదేవచార్యులు, వామనచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పామెనలో..

పామెనలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సినీ నటులు బిత్తిరి సత్తి, కొమరక్కలు పాల్గొని ప్రజలను అలరించారు. చేవెళ్ల మండల కేంద్రంలో దుర్గామాత మండపం వద్ద జరిగిన పూజల్లో శాపూర్ నవదుర్గ అమ్మవారి ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ప్రతీ రోజు మండపం వద్ద అన్నదానం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

షాబాద్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నారని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. కుమ్మరిగూడ గ్రామంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కేతన్నలతో కలిసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. హైతాబాద్, కుమ్మరిగూడ, తాళ్లపల్లి, మల్లారెడ్డిగూడ, సర్దార్‌నగర్, మన్‌మర్రి తదితర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రమేశ్ యాదవ్, అవిలాష్‌గౌడ్, కుమ్మరి శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: భక్తిభావం ప్రతీఒక్కరు అలవర్చుకోవాలని అమ్డాపూర్ రక్తమైసమ్మ దేవాలయ పూజారి అంజన్‌శాస్త్రీ అన్నారు. అమ్డాపూర్ రక్తమైసమ్మ దేవాలయ ఆవరణలో నెలకొల్పిన దుర్గామాతకు భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహిస్తున్నారు. గొల్ల రాములు, నల్ల తిరుపతిరెడ్డి, కోళ్ల జంగయ్య, చాకలి శ్రీశైలం, గోళ్ల భరత్, పోతు నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరిదేవిగా

కొందుర్గు: జిల్లేడ్‌లో అమ్మవారు బాలాత్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూజారి వీరేషం ఆధ్వర్యంలో గ్రామస్తులు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ బాబురావు, గ్రామస్తులు సుష్మిత, మహేశ్, శృతి, బాలామణి, రాములు, శ్రీవిద్య, శ్రీనివాసు, వసంత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


పామెన గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమరక్క, బిత్తిరి సత్తి


షాబాద్: కుమ్మరిగూడలో దుర్గామాతకు పూజలు చేస్తున్న పట్నం అవినాష్‌రెడ్డి


జిల్లేడ్‌లో హోమం నిర్వహిస్తున్న గ్రామస్తులు